# చే'నేత'కు ప్రోత్సాహం.. సుస్థిరతకు దోహదం

**అభివృద్ధిలో సుస్థిరతను నేటి ప్రపంచం ఒక మార్గదర్శక సూత్రంగా స్వీకరిస్తున్నది. ఈ నేపథ్యంలో సుస్థిరతను ముందుంచే క్రమంలో భారతీయ చేనేత రంగం ప్రాముఖ్యత మరింత పెరిగింది. పత్తి సాగును ప్రోత్సహించడంలో, నేత పద్ధతుల్లో సుస్థిరతను నిర్ధారించే కార్యక్రమాల్లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కీలక పాత్ర పోషిస్తుంది. ఆ వివరాలు తెలుసుకుందాం.**

- తయారీకి సంబంధించి ఆది నుంచి అంతం వరకు సమాచారమంతటినీ నిక్షిప్తం చేయగల బ్లాక్‌చైన్ టెక్నాలజీని ఉపయోగించి 'కస్తూరి కాటన్ భారత్' బ్రాండ్‌ను పరిచయం చేశారు. ఇలా భారతీయ పత్తి వస్త్రాల విలువను పెంపొందించడానికి, ప్రోత్సహించడానికి కాటన్ టెక్స్‌టైల్ వాల్యూ చైన్‌లో పారదర్శకత కోసం ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పడం ఒక సంచలనాత్మక చొరవగా చెప్పుకోవచ్చు.
- సంప్రదాయ హస్తకళకు ఆడంబరపుటంచులను (లగ్జరీ టచ్) చేర్చి భారతదేశంలోని వస్త్ర వారసత్వం గొప్పదనాన్ని ప్రదర్శించగలుగుతున్నారు.
- భారత్‌లో పత్తికి అపారమైన ప్రాముఖ్యత ఉంది. ఇది కేవలం కీలకమైన వాణిజ్య పంటగానే కాకుండా దేశంలోని గొప్ప సంప్రదాయక వస్త్ర వారసత్వ స్థిరత్వానికి, కళాత్మక చైతన్యానికి చిహ్నంగా నిలిచింది.
- వేలాది సంవత్సరాలుగా నెలకొన్న గొప్ప వారసత్వ సంపద వల్ల భారతీయ నేత వస్త్రాలు కోట్లాది మందిని అలరించడమే కాకుండా లక్షలాది మందికి గ్రామీణ ఆ ప్రాంతాల్లో జీవనోపాధిని కల్పించాయి.
- భారతదేశానికి వేలాది సంవత్సరాల గొప్ప నేత వారసత్వ సంపద ఉంది. దేశంలోని ప్రతి ప్రాంతంలో దానికి సంబంధించి సొంత ప్రత్యేకతతో వస్త్రాల నేసే సంప్రదాయం ఉంది.
- ఇది ఆయా ప్రాంతాల్లోని వస్త్రాల ప్రత్యేకతకు గుర్తింపు తెచ్చి పెడుతుంది. క్లిష్టమైన బెనారస్ సరిగంచు బుటా వేసిన పట్టు.
- బ్రోకేడ్ వస్త్రాల నుంచి తెలంగాణలోని శక్తిమంతమైన ఇక్కత్ వరకు, భారతీయ వస్త్రాలు నేతన్నల అసమానమైన నైపుణ్యానికి కళాత్మక వ్యక్తీకరణకు ప్రతీకగా భావించవచ్చు.
- భారతీయ చేనేతల సహజమైన పర్యావరణ అనుకూలతే వారిని సుస్థిరత కోసం అన్వేషణలో విభిన్న స్థాయిలో నిలుపుతున్నది సంప్రదాయకంగా భారతీయ చేనేత కార్మికులు పత్తి, పట్టు, జనపనార, ఉన్ని వంటి స్థానికంగా సేకరించిన సహజ నారలు, దారాలపై ఆధారపడి పర్యావరణంపై తక్కువ ప్రభావం చూపే పురాతన పద్ధతులను ఉపయోగించి ప్రాసెస్ చేస్తారు.
- ఈ నార దారాలు (ఫైబర్‌లు) కాలుష్యం, ప్రకృతి వనరుల క్షీణతకు దోహదపడే సింథటిక ప్రత్యామ్నాయాల్లా కాకుండా, మట్టిలో కలిసిపోగల (బయో డిగ్రేడబుల్), పునరుత్పాదనకు, జీవ వైవిధ్యానికి మద్దతునిస్తాయి.
- భారతీయ సంప్రదాయ నేత పద్ధతులు స్థానిక సమాజాల్లో లోతుగా పాతుకుపోయి, సామాజిక ఐక్యతను ఆర్థిక సాధికారతను పెంపొందించాయి.
- ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో దేశవ్యాప్తంగా మిలియన్ల మంది కళాకారులకు చెల్లాచెదురుగా ఉన్న నేత సమూహాలు తగిన జీవనోపాధి కల్పించడంలో తోడ్పడుతున్నాయి.
- భారతీయ చేనేతలకు మద్దతు ఇవ్వడం ద్వారా వినియోగదారులు తమ సంప్రదాయాల (ఫ్యాషన్) సుస్థిరతపై పెట్టుబడి పెట్టడమే కాకుండా సంప్రదాయ చేతిపనుల సంరక్షణకు, చేతి వృత్తుల సంఘాల సంక్షేమానికి కూడా దోహదపడినట్లవుతుంది.
- నేడు ప్రపంచం సుస్థిరతను మార్గదర్శక సూత్రంగా స్వీకరిస్తున్నందున భారతీయ చేనేత ప్రాముఖ్యత మరింత పెరిగింది.
- ఈ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్న కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి, వ్యవసాయం, నేత పద్ధతుల సుస్థిరతను నిర్ధారించడంలో అగ్రగామిగా నిలుస్తుంది.





గ్రూప్-1 ప్రత్యేకం, జనరల్ ఎస్సే

- కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ పరిపాలనా నియంత్రణలో 1970, జూలై 31న ఏర్పాటైన సీసీఐ దేశంలోని పత్తి రైతుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు, పత్తికి కనీస మద్దతు ధర కల్పించే కార్యకలాపాలను చేపట్టే ప్రధాన మధ్యవర్తిత్వ సంస్థ (సెంట్రల్ నోడల్ ఏజెన్సీ)గా పని చేస్తుంది.
- ఈ సంస్థ పత్తి రైతులకు రక్షణ కవచంగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా మార్కెట్ అస్థిరత సమయంలో దోపిడీని నిరోధించడం ద్వారా వారికి లాభదాయకమైన ధరలను అందించడంలో సహకరిస్తుంది.
- ఏది ఏమైనప్పటికీ పత్తి రైతులకు గిట్టుబాటు ధరలను నిర్ధారించడం కంటే సీసీఐ తన నిబద్ధతను విస్తరించింది.
- ఈ సుస్థిర ప్రయత్నంలో ఇది ఒక మార్గదర్శక శక్తిగా ఉద్భవించింది.
- భారతీయ చేనేతలను ప్రోత్సహించడం ద్వారా సుస్థిరతను మరింత ప్రోత్సహించే ప్రయత్నాలకు సీసీఐ నాయకత్వం వహిస్తుంది.
- భారతీయ నేతలో అత్యంత విలువైన నాణ్యతలున్నప్పటికీ స్థిరత్వం వైపు వారి ప్రయాణంలో అనేక సవాళ్లు ఎదురవుతూనే ఉన్నాయి.
- భారీ వస్త్ర పరిశ్రమల నుంచి పోటీ, మౌలిక సదుపాయాల కొరత, యువతరంలో సంప్రదాయ వస్త్రధారణపై ఆసక్తి తగ్గడం వంటి కారణాల వల్ల సంప్రదాయ నేత సంఘాల మనుగడకు పెనుముప్పు వాటిల్లుతుంది.
- అయితే ఈ సవాళ్లు కూడా నూతన ఆవిష్కరణలకు, కొత్త సహకారాలకు తగిన అవకాశాలను కల్పిస్తాయి.
- సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడం, నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడులు పెట్టడం, వాటాదారులతో భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా భారతీయ చేనేత కార్మికులు అడ్డంకులను అధిగమించి వేగంగా మారుతున్న ప్రపంచంలో అభివృద్ధి చెందగలుగుతారు.
- స్థానిక టెక్స్‌టైల్, హస్తకళ వ్యాపారాలకు మద్దతు ఇవ్వడంలో సీసీఐ ముందంజలో ఉంది.
- సీసీఐ దాని శాఖలు, అలాగే కార్పొరేట్ కార్యాలయం తమ అధికార పరిధిలోని దాని గౌరవనీయమైన కొనుగోలుదారులు, స్థానిక చిన్న వ్యాపారులు, ఉద్యోగులు ఇతర వాటాదారులందరినీ నేత కార్మికులు, చేతి వృత్తుల వారి నుంచి బహుమతి వస్తువులను కొనుగోలు చేయడాన్ని ప్రోత్సహిస్తుంది.
- ఒకవైపు భారతదేశ స్వదేశీ హస్తకళలను సంరక్షించేందుకు, మరోవైపు దేశంలో పర్యావరణ అనుకూల ఉత్పత్తులను ప్రోత్సహించే ప్రయత్నాలను బలోపేతం చేసేందుకు ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయి.
- ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కేవీఐసీ) వ్యూహాత్మక సహకారంతో సీసీఐ సుస్థిరతపై ప్రభావాన్ని మరింత పెంచుతుంది.
- కేవీఐసీ మాత్రమే భారత జాతీయ పతాకాలను తయారు చేయడానికి అధికారం కలిగిన ఏకైక చట్టబద్ధమైన సంస్థ కావడం వల్ల అందుకు అవసరమైన పత్తి సరఫరా కోసం సీసీఐపై ఆధారపడుతుంది.
- రోజువారీ ఈ వేలం ద్వారా పోటీ నిబంధనలను విధించడం ద్వారా కేవీఐసీ యూనిట్లు తమ ముడి పత్తిని స్థిరంగా కొనుగోలు చేసేలా సీసీఐ నిర్ధారిస్తుంది.
- ఈ విధంగా దేశమంతటా ఎగురవేసే ప్రతి త్రివర్ణ పతాకం సీసీఐ స్థిరమైన అభ్యాసాల ద్వారా మూర్తీభవించిన దేశభక్తికి నిదర్శనంగా నిలుస్తుంది.
- ప్రపంచం పర్యావరణ సవాళ్లతో సతమతమవుతున్నప్పుడు సీసీఐ చేపట్టిన కార్యక్రమాలు ఆశాకిరణాలుగా పని చేస్తాయి.
- ఆవిష్కరణ, సుస్థిరతతో సంప్రదాయ బంధం పెనవేయడం ద్వారా సీసీఐ భారతీయ చేనేత గొప్ప వారసత్వాన్ని కాపాడటమే కాకుండా ప్రకాశవంతమైన పచ్చని భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుంది.
- భారతీయ హస్తకళలకు సంబంధించిన ప్రతి అంశంలోనూ స్థిరత్వాన్ని ప్రోత్సహించే విధంగా భాగస్వామ్యాలు, ప్రచారాలు, స్థానిక కళాకారులపై నిబద్ధత ద్వారా సీసీఐ పరివర్తన శక్తిని వెల్లడిస్తుంది.

## చేనేతలో పర్యావరణ పరిరక్షణ

- మనిషి ఎంతగా అభివృద్ధి చెందినా పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ఆ దిశగా చేనేత ఓ చక్కని మార్గమని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు.
- వస్త్రోత్పత్తికి వాడే పరికరాలైన మగ్గం, రాట్నం, కుంచె, అచ్చులు, పించర, నాడె ఇలా దాదాపు పరికరాలన్నీ కర్ర నుంచి తయారైనవే. ఇందులో వాడే నూలు అచ్చంగా పత్తి నుంచి వచ్చిందే. అదే విధంగా వీటికి అద్దే రంగులు కూడా ప్రకృతి సిద్ధమైనవే.
- అందుకే చేనేత వస్త్రాలు ధరిస్తే పర్యావరణాన్ని కాపాడుకోవడమే కాదు, మన చర్మాన్ని పరిరక్షించుకోగలం.
- ముఖ్యంగా ఉష్ణోగ్రతకు అనుగుణంగా మన శరీరంలో కలిగే మార్పులను అదుపు చేయడానికి, అలాగే కాలుష్యం కారణంగా మన శరీరం మీద పడే విషపూరితమైన ప్రభావాల్ని తట్టుకోవడానికి చేనేత వస్త్రాలు ఎంతో ప్రయోజనకారి అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.
- వేసవిలో చల్లదనాన్ని, చలి కాలంలో వెచ్చదనాన్ని అందించే చేనేత మన శరీరానికే కాకుండా పర్యావరణానికి కూడా రక్షణ కవచమే.

## తెలుగు చేనేతకు దక్కిన గౌరవాలు

- భూదాన్ పోచంపల్లి గ్రామాన్ని యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ ప్రపంచ పర్యాటక గ్రామంగా గుర్తించింది.
- గొల్లభామ చీరకు ప్రసిద్ధి చెందిన చంద్లాపూర్ గ్రామం ఉత్తమ పర్యాటక గ్రామంగా ఎంపికైంది.
- శ్రీకాళహస్తి కలంకారి, పెడన కలంకారి, ఉప్పాడ జామ్దాని చీర, వెంకటగిరి చీరలు, మంగళగిరి చీరలు, ధర్మవరం పట్టుచీరలు పావడాలు, పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీర, సిద్దిపేట గొల్లభామ చీర, నారాయణపేట చేనేత చీర, తేలియా రుమాల్‌కు జియోగ్రాఫికల్ పేటెంట్ హక్కు లభించింది.
- దుబ్బాక లెనిన్ కాటన్ చీర విరాసత్ పేరిట జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో తళుకులీనింది.
- పోచంపల్లి ఇక్కత్ సిల్క్ చీరను భారత ప్రధాని ఫ్రాన్స్ ప్రథమ మహిళకు బహుమతిగా అందించారు.
- వెంకటగిరి చేనేత కళాకారులు తయారు చేసిన చీరను భారత ప్రధాని బంగ్లాదేశ్ ప్రధానికి కానుకగా ఇచ్చారు.
- సిద్దిపేట గొల్లభామ చీరను జీ20 సదస్సులో ప్రత్యేకంగా ప్రదర్శించారు.
- పుట్టపాక తేలియా రుమాల్‌ను జీ20 సదస్సులో పాల్గొన్న విదేశీ అతిథులకు బహూకరించారు.
- పోచంపల్లి ఇక్కత్, పుట్టపాక తేలియా రుమాల్‌కు గుర్తింపుగా పోస్టల్ కవర్లను ముద్రించారు.
- చీర నేయటం కోసం తల్లి పడే కష్టాన్ని తగ్గించేందుకు ఎంతో పరిశోధించి లక్ష్మి ఆసు యంత్రాన్ని రూపొందించిన చింతకింది మల్లేశం పద్మశ్రీకి ఎంపికయ్యారు.
- ఒకప్పుడు భారతదేశ చేనేత ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. రోము ప్రజలు మన నేత వస్త్రాలను అధిక ధర పెట్టి కొనేవారని చరిత్ర ద్వారా తెలుస్తుంది. ఆలియన్ కాలంలో బంగారంతో మన వస్త్రాలను తూచేవారని ప్రతీతి. అందుకే మెగస్తనీస్, మార్కోపోలో, ఫాహియాన్ వంటి వారు మన దేశానికి వచ్చి ఇక్కడి చేనేత పనితనాన్ని చూసి మంత్రముగ్ధులయ్యారని చెబుతారు.
- స్వరాజ్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన చేనేతకు స్వరాజ్య సముపార్జన తర్వాత సరైన దన్ను లభించలేదనే చెప్పాలి.
- తక్కువ ధరకు లభించే విదేశీ వస్త్రాల కారణంగా మన చేనేత నిరాదరణకు గురైంది. ఈ పరిస్థితిలో మార్పు కోసం ప్రజలే ముందుకు రావాల్సిన అవసరం ఉంది.
- చేనేతను రక్షించుకోగలిగితే వ్యవసాయాన్ని, పర్యావరణాన్ని రక్షించుకున్న వాళ్లమవుతాం. మనదైన వస్త్ర వైభవాన్ని ముందుతరాలకు అందజేసిన వాళ్లమవుతాం.

**'యోజన' సౌజన్యంతో..**

విద్య, ఉద్యోగ సమాచారం

## ఫ్యాకల్టీ పోస్టులు...

**గతి శక్తి విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 33
- **పోస్టులు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 30
- **వెబ్‌సైట్:** https://gsv.ac.in

## ఎంఎస్ఎంఈలో...

**విశాఖపట్నంలోని ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 19
- **పోస్టులు:** జూనియర్ అకౌంటెంట్, ఆఫీస్ అసిస్టెంట్, ల్యాబ్ అసిస్టెంట్, ఫ్యాకల్టీ తదితరాలు
- **ఎంపిక:** వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** మే 28, 29
- **వెబ్‌సైట్:** www.msmetcvvizag.org

## ఎంబీఏ ప్రవేశాలు

**నేషనల్ పవర్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌పీటీఐ)లో కింది కోర్సులో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది.**

- **కోర్సు:** ఎంబీఏ
- **స్పెషలైజేషన్లు:** సస్టెయినబిలిటీ, సైబర్ సెక్యూరిటీ అండ్ క్లౌడ్, డేటా సైన్స్ అండ్ డేటా అనలిటిక్స్
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూన్ 19
- **వెబ్‌సైట్:** www.npti.gov.in

పోటీ పరీక్షల ప్రత్యేకం
డీఎస్సీ : ఎకానమీ
టెట్, ఎస్జీటీ : మ్యాథమెటిక్స్

# 'మిచౌంగ్' తుఫానుకు ఏ దేశం పేరు పెట్టింది?



పోటీ పరీక్షల ప్రత్యేకం, కరెంట్ అఫైర్స్

1. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో INC ఎన్ని స్థానాల్లో గెలిచింది?
   1) 63 2) 64
   3) 65 4) 66
2. 2023 మిలియనీర్ ఫార్మర్ అవార్డు విజేత ఎవరు?
   1) జగదీష్‌రెడ్డి 2) రమేష్ నాయక్
   3) సూర్యకుమార్ 4) అశోక్ పాండే
3. IRRI (ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్)ను ఎప్పుడు స్థాపించారు?
   1) 1960 2) 1965
   3) 1970 4) 1980
4. ఇటీవల వార్తల్లో నిలిచిన కార్డినల్ జార్జి ఎలెన్ చేలీ ఏ రాష్ట్ర బిషప్?
   1) కేరళ 2) గోవా
   3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్
5. BBC నూతన ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) సమీర్ షా 2) సమీర్ సోని
   3) అరవింద్ పాండే 4) కృష్ణ కుమార్
6. BBC ప్రస్తుత డైరెక్టర్ జనరల్ ఎవరు?
   1) టిమ్ డేవి
   2) ఆంటోని గుటెరస్
   3) టెడ్రోస్ అధనోమ్
   4) ఇంద్రమణి పాండే
7. సాత్పురా పులుల సంరక్షణ కేంద్రం ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఉత్తరప్రదేశ్ 2) మధ్యప్రదేశ్
   3) అస్సాం 4) కేరళ
8. NDRF ఏపీ రాష్ట్రానికి ఎన్ని కోట్ల నిధులు విడుదల చేసింది?
   1) 491 2) 492
   3) 493 4) 494
9. NDRF తమిళనాడు రాష్ట్రానికి ఎన్ని కోట్ల నిధులను విడుదల చేసింది?
   1) 430 2) 440
   3) 450 4) 460
10. 'మిచౌంగ్' తుఫానుకు ఏ దేశం పేరు పెట్టింది?
    1) నేపాల్ 2) మయన్మార్
    3) ఇండియా 4) శ్రీలంక
11. పరమ్ పరాగత్ కృషి వికాస్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిన సంవత్సరం?
    1) 2014 2) 2015
    3) 2016 4) 2017
12. ఏ సంస్థ అంచనా ప్రకారం భారత వృద్ధి రేటు 7 % ?
    1) SBI 2) RBI
    3) IMF 4) ADB
13. సార్క్ చార్టర్ డే ను ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) డిసెంబర్ 6 2) డిసెంబర్ 7
    3) డిసెంబర్ 8 4) డిసెంబర్ 9
14. సార్క్ సభ్య దేశాల్లో లేని దేశం ఏది?
    1) మలేషియా 2) నేపాల్
    3) భూటాన్ 4) ఇండియా
15. 2023 ఫోర్బ్స్ అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో భారత్ నుంచి ఎంత మంది ఎంపికయ్యారు?
    1) 3 2) 4 3) 5 4) 6
16. 2023 ఇండియన్ జియో ఫిజికల్ యూనిట్ అవార్డు విజేత ఎవరు?
    1) లబానీ రే 2) రోష్ని నాడార్
    3) కిరణ్ మజుందార్ 4) సోమ మండెల్
17. వరల్డ్ రేడియో కమ్యూనికేషన్ కాన్ఫరెన్స్ ఎక్కడ జరిగింది?
    1) న్యూఢిల్లీ 2) దుబాయ్
    3) న్యూయార్క్ 4) పారిస్
18. ఐటీయూ (ఇంటర్నేషనల్ టెలీ కమ్యూనికేషన్ యూనియన్)ను ఎప్పుడు స్థాపించారు?
    1) 1864 2) 1865
    3) 1866 4) 1867
19. 2023 టైమ్ మ్యాగజైన్ అథ్లెట్ ఆఫ్ ది ఇయర్‌గా ఎవరు నిలిచారు?
    1) లియోనల్ మెస్సీ 2) కె.ఎంబపే
    3) క్రిస్టియానో 4) నీరజ్‌చోప్రా
20. ప్రతి సంవత్సరం ఆర్మ్‌డ్ ఫోర్సెస్ పతాక దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) డిసెంబర్ 6 2) డిసెంబర్ 7
    3) డిసెంబర్ 8 4) డిసెంబర్ 9
21. 2023 యూఎన్ గ్లోబల్ క్లైమేట్ యాక్షన్ అవార్డు విజేత ఎవరు?
    1) Michelle Zarate Palomec
    2) Sebastian Mwaura
    3) Norman Borlaug
    4) A & B
22. UNEP అనే సంస్థను ఎప్పుడు స్థాపించారు?
    1) 1971 2) 1972
    3) 1973 4) 1974
23. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) డిసెంబర్ 6 2) డిసెంబర్ 7
    3) డిసెంబర్ 8 4) డిసెంబర్ 9
24. ICAO (ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్)ను స్థాపించిన సంవత్సరం?
    1) 1946 2) 1947
    3) 1948 4) 1949
25. ప్రస్తుతం దేశంలో అంతర్జాతీయ విమానాశ్రయాలు ఎన్ని కలవు?
    1) 34 2) 33 3) 35 4) 36

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 2 | 3. 1 | 4. 1 |
| 5. 1 | 6. 1 | 7. 2 | 8. 3 |
| 9. 3 | 10. 2 | 11. 2 | 12. 2 |
| 13. 3 | 14. 1 | 15. 2 | 16. 1 |
| 17. 2 | 18. 2 | 19. 1 | 20. 2 |
| 21. 4 | 22. 2 | 23. 2 | 24. 2 |
| 25. 3 | | | |

1. ఇటీవల ఏ అంతర్జాతీయ సంస్థ భారత ఆర్థిక వ్యవస్థ రూ.5 లక్షల కోట్లకు (2027-28) చేరనుందని ప్రకటించింది?
   1) World Bank 2) IMF
   3) ADB 4) BRICS
2. ప్రపంచంలో అత్యధిక కర్బన ఉద్గారాలను విడుదల చేసే దేశాల్లో భారత్ ర్యాంకు ఎంత?
   1) 1 2) 2 3) 3 4) 4
3. GRSE ప్రస్తుత చైర్మన్ ఎవరు?
   1) ఎం.రాకేష్ 2) పి.ఆర్. హరి
   3) వివేక్ శర్మ 4) కె.రాజా
4. ఇటీవల ప్రపంచ నెంబర్‌వన్ టెన్నిస్ క్రీడాకారుడిగా ఎవరు నిలిచారు?
   1) నొవాక్ జకోవిచ్ 2) రఫెల్ నాదల్
   3) రోజర్ ఫెదరర్ 4) కె.శ్రీకాంత్
5. ప్రస్తుత కేంద్ర పట్టణాభివృద్ధి సహాయ మంత్రి ఎవరు?
   1) కౌషల్ కిశోర్ 2) జి.అరహ్మనే
   3) వి.రామారావు 4) ఎన్.పటేల్
6. దేశంలో అత్యధిక సైబర్ నేరాలను నమోదు చేసిన రాష్ట్రం ఏది?
   1) తెలంగాణ 2) ఏపీ
   3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్
7. లాల్ దుహోమా ఏ రాష్ట్రానికి నూతన ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు?
   1) మిజోరం 2) ఛత్తీస్‌గఢ్
   3) మధ్యప్రదేశ్ 4) గోవా
8. యునెస్కో ఎగ్జిక్యూటివ్ బోర్డు ఆసియా పసిఫిక్ గ్రూప్‌నకు వైస్ చైర్మన్‌గా ఏ దేశం ఎన్నికయ్యింది?
   1) ఇండియా 2) పాకిస్థాన్
   3) చైనా 4) అమెరికా
9. యునెస్కో ఎగ్జిక్యూటివ్ బోర్డులో ఎన్ని సభ్య దేశాలు కలవు?
   1) 56 2) 57 3) 58 4) 59
10. 2030 నాటికి ఏ సంస్థ అంచనా ప్రకారం భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రానుంది?
    1) ADB 2) IMF
    3) S&P 4) RBI
11. మొదటి ఆసియా రేంజర్ ఫోరమ్ సమావేశం ఎక్కడ ప్రారంభించారు?
    1) అగర్తల 2) గువాహటి
    3) పాట్నా 4) ఢిల్లీ
12. దేశంలో అత్యధికంగా ఆత్మహత్యలు నమోదైన రాష్ట్రం ఏది?
    1) గోవా 2) సిక్కిం
    3) బీహార్ 4) ఉత్తరప్రదేశ్
13. తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రి ఎవరు?
    1) ఉత్తమ్‌కుమార్ రెడ్డి
    2) రేవంత్ రెడ్డి
    3) కేసీఆర్ 4) జానారెడ్డి
14. COP 28 బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (BESS) కన్సార్టియంలో చేరిన ఆసియా దేశం ఏది?
    1) బంగ్లాదేశ్ 2) ఇండియా
    3) నేపాల్ 4) మాల్దీవులు
15. ఇండియా ఇంటర్నెట్ గవర్నెన్స్ ఫోరమ్ 2023 ఎక్కడ నిర్వహించారు?
    1) చెన్నై 2) న్యూఢిల్లీ
    3) ముంబయి 4) బెంగళూరు

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 3 | 3. 2 | 4. 1 |
| 5. 1 | 6. 1 | 7. 1 | 8. 2 |
| 9. 3 | 10. 3 | 11. 2 | 12. 2 |
| 13. 2 | 14. 2 | 15. 2 | |

1. 2023 కాప్ 28 సదస్సుకు అధ్యక్షత వహించినది ఎవరు?
   1) సుల్తాన్ అహ్మద్-అల్-జబర్
   2) సుల్తాన్ షేక్ అహ్మద్
   3) మహ్మద్ బిన్ ఖలీఫా
   4) హసన్ రౌహానీ
2. మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
   1) 2012 2) 2013
   3) 2014 4) 2015
3. దేశంలో ప్రపంచ సాంస్కృతిక కార్యక్రమాలు ఎక్కడ ప్రారంభమయ్యాయి?
   1) న్యూఢిల్లీ 2) ముంబయి
   3) లక్నో 4) కోల్‌కతా
4. భారతదేశ సాంస్కృతిక రాజధానిగా ఏ నగరాన్ని పిలుస్తారు?
   1) కోల్‌కతా 2) ముంబయి
   3) చెన్నై 4) ఢిల్లీ
5. ఉత్తరాఖండ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు 2023ను ఎవరు ప్రారంభించారు?
   1) రాజ్‌నాథ్ సింగ్ 2) మోదీ
   3) అమిత్‌షా 4) సీజేఐ
6. ఉత్తరాఖండ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు నినాదం ఏమిటి?
   1) Peace to Prosperity
   2) Peace to Change
   3) Peace to Relations
   4) Peace to Trust
7. ఇండియన్ నేవీ నూతన వైస్ చీఫ్ ఎవరు?
   1) దినేష్ త్రిపాఠి
   2) సంజయ్ జస్‌జిత్ సింగ్
   3) ఆర్.హరికుమార్ 4) మనోజ్ సోని
8. దేశంలో మొదటి ఇండియన్ నేవీ డే ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
   1) 1971 2) 1972
   3) 1973 4) 1974
9. ఇటీవల వార్తల్లో నిలిచిన మహువా మొయిత్రా ఏ రాజకీయ పార్టీకి చెందిన ఎంపీ?
   1) INC 2) BJP
   3) AITC 4) NCP
10. ప్రస్తుత కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ఎవరు?
    1) ప్రహ్లాద్ జోషి 2) ఆర్‌కే సింగ్
    3) గిరిరాజ్ సింగ్ 4) పీయూష్ గోయల్
11. అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) డిసెంబర్ 8 2) డిసెంబర్ 9
    3) డిసెంబర్ 10 4) డిసెంబర్ 11
12. 2022 ప్రపంచ అవినీతి దేశాల సూచీలో భారత్ ర్యాంకు ఎంత?
    1) 84 2) 86
    3) 85 4) 87
13. అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
    1) 2004 2) 2005
    3) 2006 4) 2007
14. ప్రపంచంలో అవినీతి లేని దేశం ఏది?
    1) డెన్మార్క్ 2) న్యూజిలాండ్
    3) నార్వే 4) యూకే
15. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) డిసెంబర్ 8 2) డిసెంబర్ 9
    3) డిసెంబర్ 10 4) డిసెంబర్ 11
16. ఆస్ట్రేలియన్ ఓపెన్ నూతన ప్రైజ్‌మనీ ఎంత?
    1) రూ.480 కోట్లు 2) రూ.484 కోట్లు
    3) రూ.485 కోట్లు 4) రూ.487 కోట్లు
17. సుప్రీంకోర్టు స్టాండింగ్ కౌన్సిల్‌గా ఎవరు నియమితులయ్యారు?
    1) కె.శ్రావణ్ కుమార్
    2) అరవింద్ పాండే
    3) విజయ్ కుమార్ 4) మన్‌దీప్ సింగ్
18. 2023 ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య భారత వృద్ధిరేటు ఎంత?
    1) 7.5 శాతం 2) 7.6 శాతం
    3) 7.7 శాతం 4) 7.8 శాతం
19. ఇటీవల ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్రం?
    1) ఏపీ 2) బిహార్
    3) ఒడిశా 4) కేరళ
20. 2023 యునెస్కో వెర్సైయిల్స్ అవార్డును దేశంలోని ఏ ఎయిర్‌పోర్ట్ పొందింది?
    1) కెంపెగౌడ
    2) లాల్‌బహదూర్ శాస్త్రి
    3) కొచ్చిన్ దొరై 4) అన్నా దొరై
21. కర్బీ యూత్ ఫెస్టివల్ 2024 ఏ రాష్ట్రంలో జరిగింది?
    1) అసోం 2) గుజరాత్
    3) కేరళ 4) మధ్యప్రదేశ్

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 3 | 3. 1 | 4. 1 |
| 5. 2 | 6. 1 | 7. 1 | 8. 1 |
| 9. 3 | 10. 1 | 11. 2 | 12. 3 |
| 13. 2 | 14. 1 | 15. 3 | 16. 4 |
| 17. 1 | 18. 3 | 19. 1 | 20. 1 |
| 21. 1 | | | |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

